

# డెత్ ఆఫ్ మాన్

శివాజీ

**ఆశానిరాశల మధ్య వీధిలో**
అనుమానపు మొదటి మలుపులో ఆ ప్రమాదం జరిగిందట...అజ్ఞానపు మసక చీకట్లో, ఆలోచనా దీపం మిణుకు మిణుకు మంటున్న సమయంలో జరిగిందట ఆక్సిడెంట్...

నలభయేళ్ళు అడ్డంగా బతికేసిన ఆరడుగుల శరీరం అతగాడిది...పోస్ట్‌మార్టమ్ గదిలో (గదిలో ప్రేమవనిలో పువ్వులు గుచ్చెత్తే చేతులుంటాయా మరి!)యంత్ర భాగాల్లాంటి చేతులతో మొదలంటా నరుకుతున్నాడు - డాక్టరు....అతగాడు ఓ పొయెట్ అన్నీఅనక క్రిటిక్‌గా మారేడనీ వినికిడి...
ఆరంభమయింది...అసలు ఆ శవం తాలూకు తల శరీరానికి ఆమడ దూరంలో దొరికిందట...."కొత్తగా తలకాయలేమ-ఎలానో" అనుకున్న ఆసామికి దొరికిందట తల...సరే...ఆ తలనే మొదట ఓపెన్ చేసేరు కవి వైద్యుడు...కపాల మోక్షం చేయించిన వైద్యుడికి మొదట

కొన్ని ఆ కీన్లు దొరికాయట తలలో...
(శవంగా మారకముందు ఎన్ని సార్లో
ప్రేమించాడు కాబోలు) లోపలిభాగం
కొంత సూన్యవనే చెప్పాలి...పోతే
కళ్ళకి "మసక తెరలు" కప్పి ఉన్నా
యట...నింపాదిగా తొలిగించి మాస్తే
"ఒకే దృష్టి"కి అలవాటయిన కను
గుడ్లని గమనించాడు డాక్టర్...ఇంక
శవం అరచేతిమీద కాంప్లెక్స్ నిర్ణయాల
రాతకోతలు బోలెడు విజయవాడ రైల్వే
స్టేషనుకు మల్లే ఖంగాళీగా వున్నాయట!
చేతులు కాలాకా ఆకులు పట్టుకున్నట్టు...
వేళ్ళచివరలు కాలిన మచ్చలున్నాయట!
చేతికి ఎముక లేదట...

అర్థమైనవాటి కాళ్ళు గడ్డాలు పట్టు
కున్న గుర్తులున్నాయట శవం ఎడమ
చేతిమీద...ఇహ గుండె.... గొంతుక
భాగంగా దొరికిందట...'గుండె గొం
తుకులోన కొట్టాడిన' దాఖలా కనిపిం
చింది. "బొత్తిగా నోరులేదట" అతనికి.
వాయిస్ లేదతనికి-జీవుడు వుండగానే
...ట...హృదయం పోనీగుండె....లో
ఒక్కగా తోడుకున్న చీకటి...ఆలోపల
శాంతిగీత ఫోర్‌సెప్స్‌కి అనలేదట...
మరె...ఏదుపు లేక పొట్ట....బోలెడు
"కళ్లు" పేరుకుపోయిందట. తొలిగిం
చాకా-అరగని అజ్ఞానం, సాహిత్యం,
కొరుకుపడని, మింగుడుపడని సమస్యల
చెత్త కనిపించిందట...కడుపులో ఏదీ
దాచుకోడండానికి వీల్లేకుండా.

వెన్నెముకలేని మనిషట... ఆభాగాన
ఆపార్థపు ఎముకలతాడు... కదిలించ
బోతే షట్ (ఇనప) చక్రాలు తిర్రు
పున్నాయట ట్రంకు పెట్టెలా...
ఊపిరితిత్తుల్లో ప్రేమని దామంగానూ,
నిజాయితీని హిపోక్రసీగానూ, అనుమా
నాన్ని శాస్త్రంగానూ, భ్రమించి దాచు
కున్న శ్లేష్మం వుందట...

భుజాలమీద నూటో ఇంటెలెక్ట్‌ని, ఆధుని
కతని పేషన్‌గానూ ధరించిన గుర్తు
లున్నాయట...చాపలుగా, మచలుగా.
కాళ్ళు అరిగిపోయి నానా "ఇజాల"
మీదా నడిచినట్టు (కాలికి బంపాలు కట్టి
వున్నాయట) దారితెన్నులేని గమ్యం
వేపు నడవప్రయత్నించినట్టున్నాయట.
చెవుల్లో-ఒకటే హోరు.. ఆలోచనాపరం
గానూ, భౌతికంగానూ జరిగిన అనుభ
వం జ్ఞాపకంలా, విజ్ఞానంలా ధ్వనించే
సరికి ఇయర్ డ్రమ్స్ చిరిగి వాలికలయి
పోయాయట...జీవననైరాశ్యపు ధూళికి
ఆశయాలగాయాలు సెప్టిక్ అయ్యా
యట పంటి మీద... రక్తం కన్‌ఫ్యూ
జన్‌లా గడ్డకట్టిందట.... మూర్ఖత్వాన్ని
"విల్ పవర్"లా అనిపించే తెల్లకణాలు
ఎక్కువయిన సంగతి విదితమేట డాక్టర్‌కి
...అస్తిత్వపు విలువల కాటన్ చొక్కా
వంటికి (శవానికి) అంటుకుపోయి తియ్య
డానికి కష్టమైందిట అసలు...

కొన్ని ఇంప్రెషన్‌ల సముదాయాన్ని
'సత్యం'గా భ్రమించిన 'స ఘటన'ల
మీద నడుస్తోంటే జీవితపు ప్రశ్నార్థకం
లాంటిలా డాషిచ్చివెళ్ళినట్టుంది...మొత్తం
శవాన్ని గమనిస్తే... దర్యాప్తు సాగ
దలచలేదు. మానసికావరణంతో పిచ్చి
మొక్కలని వెదకదల్చలేదు పోలీసు
వారు...ఆ ప్రమాదం ప్రమోదంగా
భావించారు పత్రికలవారు... అంచేత
అచ్చువెయ్యలేదు...కానీ డాక్టరు ఓ జీవన
సమీక్షకుడని చెప్పుకున్నారు గనుకే
ఈ సూత్రం. ❀